W W W.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
25-8-2025




## ఖమ్మం జిల్లాకు రెండు క్రికెట్ మైదానాలు

ది న్యూస్ ఖమ్మం డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కే ఎల్ సి నందు జీళ్ళచెరువు గ్రామంలో సూర్యాపేట హైవే ప్రక్కన నూతనంగా నిర్మించబడుతున్న క్రికెట్ మైదానా లకు సంబంధించిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇది ఖమ్మం జిల్లాకు చారిత్రాత్మకంగా నిలుస్తుందని అన్నారు.

# కలుపు మందులను కట్టడి చేద్దాం

## అధిక మోతాదులో వాడితే పంటలకు తీవ్ర నష్టం




సమృద్ధిగా వర్షాలు కురుస్తుండడంతో పాటు మండలంలోని చెరువులు, కుంటలు నిండడంతో సాగు సందడి కన్పిస్తోంది. బోర్లు, బావుల కింద నాట్లు ముగియగా చెరువులు, కుంటల కింద ముమ్మరంగా వరినాట్లు సాగుతున్నాయి. పంటల సాగులో రైతులు ఎదుర్కొనే ప్రధాన సమస్య కలుపు మొక్కల నివారణ ఎంత తొలగించినప్పటికీ ప్రతి 15 నుంచి 20 రోజుల్లో పంట కంటే ఎక్కువగా కలుపు పెరుగుతుంది. నేలసారాన్ని పంట కంటే ఎక్కువగా ఈ కలుపు మొక్కలే పీల్చేస్తాయి. అందుకే కలుపును సమూలంగా నివారించేందుకు దశాబ్దాల క్రితమే రసాయన మందులు వచ్చాయి. అయితే వీటిని ఎంత మేరకు వినియోగించాలి, ఎలా వాడాలి అనే విషయాలపై రైతులు అవగాహన కలిగి ఉంటే మేలు. కలుపు మందులను ఎంత మోతాదులో వాడాలో, ఏ కాలంలో పిచికారీ చేయాలో తెలియక రైతులు నష్టపోతున్నారు. వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ రైతులు కలుపు నివారణ మందులను వినియోగించాలి.

### వ్యవసాయ అధికారులు రైతులకు ఇచ్చిన పలు జాగ్రత్తలు

పురుగు మందులు, కలుపు మందులు వేర్వేరుగా నిల్వ చేసుకోవాలి. కలుపు మందులు వాడేటప్పుడు అంటే పిచికారీ చేసేటప్పుడు ఇతర రైతుల పంట మొక్కలపై పడకుండా చూసుకోవాలి. ఈ మందు మనుషులు, పశువులు, పక్షులు తినే ఆహార పదార్థాలపై పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని పిచికారీ చేయాలి.

వరిలో కలుపు మొక్కల నివారణకు వరి నాటిన 2 నుంచి 5 రోజుల వ్యవధిలో బ్యూటాక్లోర్ అనే మందు ఒక ఎకరానికి లీటరు గాని లీటరున్నర లేదా అనిలోఫాస్ మందు 500 నుంచి 600 మిల్లీలీటర్లు లేదా ప్రిటిలాక్లోర్ మందు 500 మిల్లీ లీటర్లు ఇసుకలో కలిపి చల్లుకోవాలి.

వరి నాటిన 20 నుంచి 25 రోజుల తర్వాత పొలంలో ఇంకా వెడల్పాకు గడ్డి. మొండి జాతి గడ్డి వంటి కలుపు మొక్కలు గుర్తిస్తే 2, 4డీ సోడియం సాల్ట్ పొడి మందును ఎకరానికి 600 నుంచి 800 గ్రాముల మందును 200 లీటర్ల నీటిలో కలిపి నేలపై పిచికారీ చేయాలి. లేదా ఒక ఎకరానికి బిస్పెరిక్ సోడియం అనే మందును 100 మిల్లీ లీటర్లు పిచికారీ చేయాలి.

పాటు పంటను కూడా ఒకేసారి నిర్మూలిస్తాం. మొండిజాతి కలుపు మొక్కలు గర్క, తుంగ, దర్భ మొక్కలపై గ్లైపోసెట్ మందు పిచికారీ చేయాలి. కలుపు మొక్కలు నాలుగు ఆకుల నుంచి ఆరు ఆకుల దశలో మందు కొట్టాలి. నీటిలో కరిగే పొడి కలుపు మందులను ఇసుకలో గాని యూరియాలో గాని కలిపి చల్లొద్దు.




## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంపై మంత్రుల కమిటీ కసరత్తు

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంపై మంత్రుల కమిటీ ఆదివారం సాయంత్రం ప్రజాభవన్ లో ప్రత్యేకంగా సమావేశమై కసరత్తు చేసింది . రాష్ట్రంలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల గణన చేపట్టాము. ఈ విషయంపై ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్ర ప్రజలకు వాగ్దానం కూడా చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు ఓబీసీ కులగణనను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టినట్లు మంత్రుల కమిటీ తెలిపింది.




## వ్యవసాయ కూలీలకు ఉపాధి కరువు

వ్యవసాయ యంత్రీకరణతో వ్యవసాయ పను లు తగ్గాయి. ఏడాదికేడాది ఉపాధి హామీ పథకం కు నిధులు కుదిస్తుండటంతో కూలీలకు ఉపాధి కరువతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ లు తెలిపారు. ఆదివారం కారేపల్లి మండల వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ జరిగింది. ఈమహాసభలో వారు మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నా వ్యవసాయ కూలి రేట్లు పెరగటం లేదన్నారు.

## పీడీఎస్‌యు మండల నూతన కార్యవర్గం ఎన్నిక



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం కేంద్రంలో పి డి ఎస్ యు ఆధ్వర్యంలో మహాసభ జరిగిన అనంతరం పీ డి ఎస్ యు నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. శనివారం జూనియర్ కళాశాలలో జరిగిన టేకులపల్లి మండలం పిడిఎస్యు 23వఈ మహాసభలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని, మండలంలోని, విద్యా సంస్థలలో ఉన్న సమస్యలపై నూతన కార్యాచరణ తో పలు తీర్మానాలను ఈ మహాసభ ఆమోదించిందని జిల్లా కార్యదర్శి జె గణేష్ తెలిపారు. మండల నూతన కమిటీ అధ్యక్షురాలు: జి.రాజేశ్వరి ఉపాధ్యక్షురాలు: బి ఉష ప్రధాన కార్యదర్శి: ఎ.లోకేష్ సహాయ కార్యదర్శి: ఉపేందర్ కోశాధికారి: బి.దీపిక సభ్యులు ఎన్.సాయికిరణ్.వి.తీలక్.దిలీప్. అజయ్ మొత్తం తొమ్మిది మందితో నూతన కార్యవర్గం ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి జె గణేష్ తెలిపారు.

## సురవరంకు ఘన నివాళులర్పించిన ఎంపీ



**ఖమ్మం, మహా:** భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ)అగ్ర నాయకులు సురవరం సుధాకర్ రెడ్డికి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం ఆయన అంత్యక్రియల కార్యక్రమంలో పాల్గొన్న వద్దిరాజు పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న సీపీఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం శుక్రవారం రాత్రి మృతి చెందిన విషయం తెలిసిందే. స్వర్గీయ సుధాకర్ రెడ్డి కోరిక మేరకు ఆయన భౌతికకాయాన్ని ఆదివారం గాంధీ వైద్య కళాశాలకు అప్పగించారు. దివంగత సుధాకర్ రెడ్డి అంతిమయాత్రలో పాల్గొనేందుకు గాను ఢిల్లీ నుంచి బయలుదేరి వచ్చిన ఎంపీ రవిచంద్ర గాంధీ వైద్య కళాశాల వద్ద ఆయన పార్థివదేహాన్ని సందర్శించి పూలదండ వేసి శ్రద్ధాంజలి ఘటించారు. స్వర్గీయ సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు, సీపీఐ శ్రేణులను ఎంపీ వద్దిరాజు పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేయాలి



**ఖమ్మం, మహా:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో వెంగళరావు నగర్ పరిధిలోని 14 బూత్ లకు సంబంధించిన బుత్ కమిటీ సభ్యులతో సమావేశం ఆదివారం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, విత్తనాభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి పాల్గొన్నారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లిహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టి జెండా ఎగురవేయాలన్నారు,నేతలంతా ఐక్యంగా పనిచేయాలని కోరారు.. అభ్యర్థి ఎవరైనా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం పని చేయాలని దిశా నిర్దేశం చేశారు.. హైదరాబాద్ కూకట్ పల్లి లోని కోలన్ రాఘవరెడ్డి ఫంక్షన్ హాల్ నందు కంభంపాటి సత్యనారాయణ సతీమణి కంభంపాటి జయలక్ష్మి దశ దిన కర్మ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గోని,వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## యూరియా కోసం రైతుల అవస్థలు పట్టటం లేదా



**నేలకొండపల్లి, ఆగస్టు 24 మహా:** యూరియా కోసం రైతులు అవస్థలు ప్రభుత్వం కు పట్టటం లేదని రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి పాల్తీయా శ్రీనివాసరావు ఆరోపించారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... యూరియా అందక రైతులు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వాల మధ్య వైరం రైతుల పై కక్ష తీర్చుకుంటున్నారని అన్నారు. అన్నదాతలు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారని అన్నారు. కానీ రైతులకు సరిపడా అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉండటం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వాలు సరఫరా, చేయలేక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారని అన్నారు. రైతులకు వెంటనే సరిపడా యూరియా ను అందించకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తానని హెచ్చరించారు. కావునా రైతులు ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో రైతు సంఘం సభ్యులు మల్లేబోయిన ఉపేందర్, కాశిబోయిన అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించాలి

### కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఆర్ఎంపీల సమరం

### గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిట్టల నాగేశ్వరావు



**కారేపల్లి, మహా:** గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిట్టల నాగేశ్వరావు రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా సింగరేణి(కారేపల్లి) మండల కేంద్రంలో ఆదివారం ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి అనంతారపు వెంకటాచారితో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వైయస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ ఆసుపత్రులలో 1000 గంటలు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు జారీ చేయలేదన్నారు. వైయస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామీణ వైద్యులను పారా మెడికల్ బోర్డు కింద తీసుకోని శిక్షణ ఇచ్చేందుకు ప్రతి ఒక్కరి నుండి రూ.200లను డిడి కట్టించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 30 వేల మంది గ్రామీణ వైద్యులు ఉన్నట్లు పేర్కొన్నారు.అనునిత్యం గ్రామీణ ప్రాంతాలలో అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవ అందిస్తున్న గ్రామీణ వైద్యులకు రక్షణ కరువైందన్నారు.దశాబ్దాల కాలంగా మారుమూల గ్రామాలలో ప్రజలతో మమేకమై అనుభవజ్ఞులైన గ్రామీణ వైద్యులు ప్రాథమిక వైద్యం అందిస్తున్నారన్నారు.గ్రామీణ వైద్యులు సకాలంలో స్పందించి అత్యవసర వైద్యం అవసరం ఉన్న వారిని సమీప పట్టణాల్లో గల ప్రధాన ఆసుపత్రులకు(అర్హత కలిగిన వైద్యుల వద్దకు)తరలించి అనేకమంది ప్రాణాలను కాపాడగలుగుతున్నారన్నారు. కొంతమంది వేధింపుల కారణంగా గ్రామాలలో ఆర్ఎంపీలు ప్రాథమిక వైద్యం చేయడానికి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ నియమ, నిబంధనలు పాటిస్తూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీలు స్థానిక ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ఆర్ఎంపి లకు రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు చట్టబద్ధత కల్పించాలనే అంశంపై ఇటీవల హైదరాబాదులో దక్షిణాది రాష్ట్రాల గ్రామీణ వైద్యుల సంఘ నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మరికొద్ది రోజుల్లో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు గ్రామీణ ప్రాంతాలలో ఆర్ఎంపీలు అందిస్తున్న ప్రాథమిక సేవలపై కనువిప్పు కల్పించుటకు ధర్నా చేసేందుకు కార్యచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు.ఆర్ఎంపీలు లేకుంటే గ్రామాలలో ప్రజలు అనేక రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడతారని గ్రామీణ వైద్యులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ వైద్యుల సేవలను గుర్తించి స్థానికంగా వారికి ఎటువంటి హాని కలగకుండా రక్షణ కల్పించాలని కోరారు.అదేవిధంగా గ్రామీణ వైద్యులు తమ అర్హతకు మించి వైద్యం చేయరాదని సూచించారు.

## స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంపై మంత్రుల కమిటీ కసరత్తు



**ఖమ్మం, మహా:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంపై మంత్రుల కమిటీ ఆదివారం సాయంత్రం ప్రజాభవన్ లో ప్రత్యేకంగా సమావేశమై కసరత్తు చేసింది . రాష్ట్రంలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల గణన చేపట్టాము. ఈ విషయంపై ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్ర ప్రజలకు వాగ్దానం కూడా చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు ఓబీసీ కులగణనను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టినట్లు మంత్రుల కమిటీ తెలిపింది. సోషియో, ఎకనామిక్, ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్, పొలిటికల్ అండ్ కాస్ట్ సర్వేలో వచ్చిన ఎంపీరికల్ డాటాను శాసనసభలో ప్రవేశపెట్టి, స్థానిక సంస్థల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును శాసనసభలో పెట్టి ఏకగ్రీవంగా ఆమోదింపజేసి గవర్నర్ కు పంపాం. ఆ బిల్లు గవర్నర్ నుంచి రాష్ట్రపతి వద్దకు వెళ్ళింది. ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద 5 నెలలుగా పెండింగ్ లో ఉంది. మరోవైపు సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఎలాంటి న్యాయపరమైన వివాదాలు ఏర్పడకుండా సలహా ఇవ్వాల్సిందిగా అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి అభిప్రాయం కోరారు. ఇదే అంశంపై సోమవారం జస్టిస్ సుదర్శన్ రెడ్డి మరియు ఢిల్లీలో ప్రముఖ న్యాయ కోవిదుల అభిప్రాయం సైతం తీసుకోవాలని మంత్రుల కమిటీ నిర్ణయించింది. సమావేశంలో మంత్రులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. కమిటీ సభ్యుడైన మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్ లో అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి కి తన అభిప్రాయాన్ని తెలియజేశారు.

# వైభవంగా వురిమళ్ల ఫౌండేషన్ వార్షికోత్సవం

## ప్రముఖ కవి మాల్యశ్రీకి భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారం ప్రదానం

- కథల, కవితల సంకలనాలు ఆవిష్కరణ
- బాల కథలకు, కవులకు, విజేతలకు నగదు పురస్కారాలు అందజేత
- వురిమళ్ల సునంద సాహిత్య సేవ అద్వితీయం
- ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు



ఖమ్మం, ఖమ్మంలోని ప్రముఖ సాహిత్య సంస్థ వురిమళ్ల ఫౌండేషన్ 7వ వార్షికోత్సవ మహోత్సవం ఆదివారం మంచికంటి మీటింగ్ హాల్‌లో వైభవంగా జరిగింది. నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సభలో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో బహుమతులకు ఎంపికైన కథల, కవితల పుస్తకాన్ని, బాల కవులు రాసిన కథలు, కవితలతో రూపొందిన సంకలనాన్ని అతిథులు ఆవిష్కరించారు. తొలుత ముఖ్య అతిథి, ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ వురిమళ్ల సునంద చేస్తున్న సాహిత్య సేవ అభినందనీయమని, అద్వితీయమని పేర్కొన్నారు. ఏడేళ్లుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వర్ధమాన రచయితలతో పాటు, బాల కవులను, కథకులనూ పోత్సహించడం అభినందించదగ్గ విజయమని పేర్కొన్నారు. అనంతరం ప్రముఖ కవులు రవిమారుత్, ఆనందాచారి, పుప్పాలకృష్ణమూర్తి, ప్రముఖ రచయిత్రులు రమాదేవి కులకర్ణి, మూర్తి శ్రీదేవి, విశ్మైక ప్రసంగిస్తూ వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు వురిళ్ల సునంద, భోగోజు ఉపేందర్‌రావు చేస్తున్న సేవలను కొనియాడారు. వురిమళ్ల పౌండేషన్ ఉద్దేశ్యాన్ని, లక్ష్యాలను వ్యవస్థాపకులు వురిమళ్ల సునంద వివరించారు. కథల, కవితల పుస్తకాన్ని అక్షరాల తోవ నిర్వాహకులు రాచమళ్ల ఉపేందర్ సమీక్షించారు. తొలుత తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతంతో సభ ప్రారంభమైంది. ప్రతి ఏటా అందచేస్తున్న భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారాన్ని ప్రముఖ రచయిత మాల్యశ్రీకి అతిథుల చేతుల మీదుగా అందచేసి సన్మానించారు. అనంతరం అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజేతలైన కథకులకు, కవులకు పురస్కారాలు అందజేసి సన్మానించారు. ఆ తర్వాత బాలసాహిత్యంలో రాణించి పోటీల్లో విజేతలకు బాల కవులకు, కథలకు సన్మానం చేశారు. అనంతరం విజేతలు తమ స్పందనలు తెలిపారు. ఈ సభకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి కవులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అక్షరాల తోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్, కవయిత్రి తాళ్ళూరి లక్ష్మీ, కవులు దేవేంద్ర, కన్నెగంటి వెంకటయ్య, సయ్యద్ షఫీ, పోతగాని సత్యనారాయణ, కొత్తపల్లి శేషు, కపిల రాంకుమార్, కంచర్ల శ్రీనివాస్, మేడగాని శేషగిరి, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఐనాల సైదులు, కోంద్రు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ స్థల దాతకు సన్మానం

**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలం ఎర్రబోడులో ఆదివాసీలకు ప్రత్యేకంగా ఉన్న స్వయంబు ముత్యాలమ్మ తల్లి విగ్రహం ఉంది. అక్కడే ఆదివాసీలు పూజలు చేస్తుంటారు. ఆ ఆలయానికి కీర్తిశేషులు నర్సింగ్ సత్యనారాయణ-సరోజిని, నర్సింగ్ ప్రసాద్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రెండు కుంటల స్థలాన్ని విరాళం ఇచ్చారు. ఈసందర్భంగా ఎర్రబోడు మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ ఆధ్వర్యంలో స్థల దాతలు నర్సింగ్ సాయిగణేష్, కవిత, పూజితల ను ఆదివాసీ పెద్దలు సన్మానించారు. ఈకార్యక్రమంలో పూనెం బాబు దొర, పెండెకట్ల నాగేశ్వరరావు, పూనెం భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సరిపడా యూరియా అందించాలి



**జూలూరుపాడు, ఆగస్ట్ 24, (మహా):** రైతులకు సరిపడా యూరియా ఇవ్వలేని దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం అని, మార్పు అనే నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల పేరుతో దొంగ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తెలంగాణలో సరిపడా యూరియా ఎరువులు దొరకక రైతుల పాలిట శాపంగా మారిందని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. గత కేసీఆర్ పాలనలో రైతు రాజు పేరుగాంచిన తెలంగాణాలో కాంగ్రెస్ పాలనలో రైతులు యూరియా కోసం రోడ్ల మీదకు వచ్చి చెప్పులు లైన్లో పెట్టి అవస్థలు పడుతున్నారని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇద్దరు కలిసి తెలంగాణ రైతులను నట్టేట ముంచుతున్నారని, రాష్ట్రంలో ఒక పక్క యూరియా కోసం రైతులు, మరోపక్క ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ కోసం విద్యార్థులు, వేతనాల కోసం ఔట్ సోర్సింగ్ కార్మికులు, రోడ్లెక్కి ధర్నాలు చేస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం బీహార్ ఎన్నికలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అని డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం ప్రజా సమస్యల పైన దృష్టి పెట్టాలని, లేని పక్షంలో రైతులు, విద్యార్థుల చేత పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ ప్రాజెక్టు విక్రయం



**ఖమ్మం, ఆగస్టు-24, మహా:** ఖమ్మం ఏదులాపురం మున్సిపాలిటీ పోలేపల్లిలోని అసంపూర్తిగా ఉన్న రాజీవ్ స్వగృహ ప్రాజెక్టును ఉన్నది ఉన్నట్లుగా ప్రాతిపదికన విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వివిధ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు మేలు చేకూర్చాలన్న లక్ష్యంతో జలజ టౌన్ షిప్ పేరుతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. నిర్మాణానికి అయిన ఖర్చుతోనే ఈ బహుళ అంతస్తుల సముదాయంతో ఉన్న ప్రాజెక్టు మొత్తాన్ని లాటరీ ద్వారా కేటాయించనున్నారు. వివిధ సహకార సంఘాలు, ఉద్యోగ సంఘాలు, బిల్డర్లు, డెవలపర్లు, జాయింట్ వెంచర్లు ఇలా గ్రూప్ హౌసింగ్ పథకాలపై ఆసక్తి ఉన్నవారు ఎవరైనా ఇందుకోసం దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ జూలై 22 వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేశారు. సెప్టెంబరు 8 వ తేదీన లాటరీ విధానంలో కేటాయించనున్నారు. దీంతో ఈ ప్రాజెక్టును గురించి తెలుసుకునేందుకు పలు సంఘాల ప్రతినిధులు ఇతరులు అనేక మంది వస్తున్నారు. సుమారు 9.22 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టులో నాణ్యతా ప్రమాణాలతో నిర్మించిన ఎనిమిది బ్లాకులు, తొమ్మిది ఫ్లోర్లు ఉన్నాయి. ఒక్కో ఫ్లోర్ లో 8 ఫ్లాట్లతో ప్రాజెక్టు మొత్తం మీద 576 ఫ్లాట్లు ఉన్నాయి. వీటి పనులు వివిధ దశల్లో అసంపూర్తిగా ఉన్నాయి. ప్రాజెక్టు కోసం ప్రత్యేకంగా 60 అడుగుల అప్రోచ్ రోడ్డు మంజూరై పనులు కొనసాగుతుండటమే కాకుండా, మున్నేరు నదికి సమీపంలో ఉండటం ప్రత్యక ఆకర్షణతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం ప్రాజెక్టు ప్రత్యేకతలని అధికారులు వివరించారు. మంచి వసతులతో మధ్యతరగతి ప్రజలకు, ముఖ్యంగా వివిధ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు మేలు చేకూర్చాలన్న లక్ష్యంతో, నిర్మాణానికి అయిన ఖర్చును మాత్రమే పరిగణనలోనికి తీసుకుంటూ చదరపు అడుగు ధరను రూ.1150 మాత్రమే నిర్ణయించామని రాజీవ్ స్వగృహ మేనేజింగ్ డైరక్టర్ వి.పి. గౌతం తెలిపారు. ఖమ్మం నగరానికి పశ్చిమ వైపున ప్రాంతం అభివృద్ధి చెందుతున్నదని, అంతే కాకుండా కొత్తగా ఏదులాపురం మున్సిపాలిటీగా మారడంతో, పురోభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఖమ్మం లోని వివిధ ఉద్యోగ సంఘాలు, సహకార సంఘాలు, ఇతరత్రా స్వచ్ఛంధ సంస్థలు ప్రభుత్వం నామమాత్రపు ధరతోనే అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.




## కాకర్లపల్లి గ్రామంలోని పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

**సత్తుపల్లి,ఆగస్టు24: మహా:**మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామంలో సి.పి.ఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సమస్యలపై సర్వే నిర్వహించారు.సర్వేలో భాగంగా గ్రామానికి సమీపంగా ఎన్టీఆర్ కాలువ స్థలం నిరుపయోగంగా ఉన్నదని గుర్తించారు.ఈ సందర్భంగా సి.పి.ఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాల క్రితం బేతుపల్లి చెరువు వరద ప్రవహించడానికి ఎన్టీఆర్ కాలువ తీయడం జరిగిందని,కొన్ని సంవత్సరాలు రైతుల పంట పొలాలకు నీళ్లు అందించడంలో ఎన్టీఆర్ కాలువ ఉపయోగపడిందని, ప్రస్తుతం బేతుపల్లి చెరువుకు ప్రత్యామ్నాయ కాలువ ఏర్పాటు చేయడంతో ఈ కాలువ నిరుపయోగంగా మారిందన్నారు. ప్రస్తుత ఎన్టీఆర్ కాలువ మురికి నీరుతో దుర్వాసన,దోమలు, పాములకు నిలయంగా మారిందన్నారు.కాకాకర్లపల్లి గ్రామంలో ఇంటి స్థలాలు లేక పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన వారికి ఇంటి స్థలాలు లేక ఇల్లు  కట్టుకోలేకపోతున్నారన్నారు. సత్తుపల్లి పట్టణంలో విరాట్ నగర్, రేజర్ల గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ కాలువలో సింగరేణి యాజమాన్యం సహకారంతో మట్టితో నింపి స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి, కల్లూరు సబ్ కలెక్టర్ తో కలిసి ఎన్టీఆర్ కాలువను పరిశీలించి కాలువ పూడ్చిన స్థలాన్ని పేద ప్రజలకు ఇళ్లస్థలాలుగా ఇస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా కాకర్లపల్లి గ్రామంలో ఎన్టీఆర్ కాలవ వ్యాపించిన ప్రదేశాన్ని పరిశీలించి సింగరేణి యాజమాన్యంతో సంప్రదించి కాల్వను మట్టితో పూడ్చి పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది.కాలనీలో మౌలిక సదుపాయాలైన సి.సి రోడ్లు, డ్రైనేజీలు,ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచించారు.ఈ కార్యక్రమంలో సి.పి.ఎం పార్టీ మండల కమిటీ సభ్యులు వేపులపాటి కుమారస్వామి, అయినంపూడి సనందరావు, బెజవాడ లక్ష్మీనారాయణ, ఆంగోతి చిట్టెమ్మ, షేక్ అఫ్జల్, బెజవాడ రామకృష్ణ, కొమరగిరి చెన్నారావు, మారేశ్వరి,షేక్ సాయి బి, అబిదా బేగం, బొమ్మ కంటే పూజిత,కోవాకుల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.













## జీళ్ళచెరువు గ్రామంలోని ఊర చెరువు అలుగు వద్ద గండిని పూడ్చివేత

**కూసుమంచి, ఆగస్టు 24,మహా:** కూసుమంచి మండలం, జీళ్ళచెరువు గ్రామంలోని ఊర చెరువు అలుగు వద్ద ఏర్పడిన గండిని ఇరిగేషన్ అధికారులు ఆదివారం పూడ్చివేశారు. గ్రామంలో గత పది రోజులుగా భారీ వర్షాలు వరదల నేపథ్యంలో అలుగుకు ఉధృతంగా వరద వచ్చి పొంగిపొర్లుతున్న నేపథ్యంలో కట్ట తెగకుండ అలుగు ప్రాంతంలో జేసీబీ సహాయంతో కొంత గండిని ఏర్పాటు చేశారు. వరద ఉధృతి కారణంగా గండి పెద్దగా ఏర్పాటు కావడంతో పదిరోజూలుగా జీళ్ళచెరువు- చేగొమ్మ రహదారి నుంచి పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రజలు, రైతులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరిగేషన్, పంచాయతీ అధికారులతో మాట్లాడారు. తక్షణమే స్పందించిన ఇరిగేషన్ ఈఈ రమేష్ రెడ్డి, ఏఈ శేఖర్, పంచాయతీ కార్యదర్శి రాజేష్ టిప్పర్లతో మట్టి పోసి జేసీబీ సహాయంతో పూడ్చివేశారు. దీంతో ప్రయాణికులు, రైతులు, ప్రజలు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

**చింతకాని,మహా:** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహకులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని చింతకాని ఎస్.ఐ నాగుల్ మీరా తెలిపారు. ఆదివారం నిర్వహకులకు, డి.జె యజమానులకు గ్రామ పెద్దలకు స్థానిక పోలీస్ స్టేషన్ లో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. మండపం నిర్వహకులు ఆన్లైన్ అప్లికేషన్ పూర్తి చేసి,విద్యుత్ శాఖ అనుమతి పత్రం, మైక్ పర్మిషన్ అనుమతి పత్రంతో జత చేసి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఇవ్వాలని,డి.జె లకు ఎటువంటి అనుమతి లేదని ఆయన పునరుద్ఘాటించారు. .మత విద్వేషాలు రెచ్చగొట్టకుండా, ఇతరులకు ఇబ్బందులు పెట్టకుండా ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని తెలియజేశారు.





# వ్యవసాయ కూలీలకు ఉపాధి కరువు

**కారేపల్లి, మహా :** వ్యవసాయ యంత్రీకరణతో వ్యవసాయ పనులు తగ్గాయి. ఏడాదికేడాది ఉపాధి హామీ పథకం కు నిధులు కుదిస్తుండటంతో కూలీలకు ఉపాధి కరువతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ లు తెలిపారు. ఆదివారం కారేపల్లి మండల వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ జరిగింది. ఈమహాసభలో వారు మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నా వ్యవసాయ కూలి రేట్లు పెరగటం లేదన్నారు. వ్యవసాయ కూలీలు ఐక్యతతోనే కూలీ రేట్లు పెంచుకోవటం సాధ్యమన్నారు. కూలి రేట్లు పెంపుతో పాటు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకంకు బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తుందని, పథకం అమలులో కొత్త నిబంధనలు విధించి కూలీలకు ఉపాధి దూరం చేస్తుందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే ప్రయత్నంలో భాగంగా మోడి ప్రభుత్వం రూ. 50.60 లక్షల కోట్ల బడ్జెట్ లో కేవలం రూ.69 వేల కోట్లు కేటాయించి ఉపాధి కూలీలకు కూలి గిట్టుబాటు కాకుండా అన్యాయం చేస్తుందని విమర్శించారు . పోరాడి సాధించుకున్న అటవీ హక్కుల చట్టాన్ని అమలు జరపటంలో ప్రభుత్వాలు ద్వంద వైఖరి అవలంబిస్తున్నాయని, ఏళ్ల తరబడి పోడు సాగు చేస్తున్న గిరిజనేతరులకు నేటికి హక్కు పత్రాలు ఇవ్వలేదన్నారు. పోడు సాగు చేస్తున్న గిరిజనేతరులకు హక్కు పత్రాలు అందించాలని డిమాండ్ చేశారు. పోడు సాగు పై ఆంక్షల తో పేదలను వ్యవసాయం దూరం చేసే ప్రయత్నం కొనసాగిస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్లాంటేషన్ పేరుతో పేదల భూము లాక్కొని, ప్రత్యామ్నాయ భూమి చూపించకుండా ఫారెస్ట్, పోలీస్ నిర్బంధాలు ప్రయోగిస్తుందన్నారు. వ్యవసాయ కార్మికుల భద్రత ,రక్షణ, కోసం సమగ్ర కూలి చట్టం తేవాలని, ఆ చట్టం అమలుకి గ్రామపంచాయతీలను వేదికలుగా నిర్ణయించాలన్నారు. కేరళ తరహాలో కూలీలందరినీ పంచాయతీ పరిధిలో నమోదు చేసి పనులన్నింటికీ రేట్లు నిర్ణయించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12వేలు, మహిళలకు నెలకు రూ.2500 హామీ అమలు ఊసే ఎత్తటం లేదన్నారు. ప్రజలను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయన్నారు. పేదలకు నిత్యావసర వస్తువులను అందించే చౌకదుకాణాలను కేవలం బియ్యం పంపిణి కేంద్రాలు మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. చౌకదుకాణాల ద్వారా నిత్యావస వస్తువులు అన్ని అందించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం నూతనకమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులు కేసగాని ఉపేందర్, కార్యదర్శి యనమనగండ్ల రవి లను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు యర్రా శ్రీనివాసరావు, కొండబోయిన నాగేశ్వరరావు, తాళ్లపల్లి కృష్ణ, సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, తుమ్మోజు రాంమ్మూర్తి, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు, ఐద్వా కార్యదర్శి కే.ఉమావతి, కరపటి రాంబాయి, సూరబాక ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.






# సీతారామపై ప్రభుత్వాల నిర్లక్ష్యం

**కారేపల్లి, మహా :** సీతారామ ప్రాజెక్టుపై ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు విమర్శించారు. ఆదివారం కారేపల్లి మండలం పాటిమీదిగుంపులో రైతు సదస్సు జరిగింది. ఈసదస్సులో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు లక్షల ఎకరాల సాగుకు నీరు అందించే సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయడం లో 20 ఏండ్ల నుండి ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. 2000 సంవత్సరం నుంచి వరసగా మూడు సీజన్లలో వచ్చిన తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో సాగర్ ఆయకట్టు బీడు గా మారిందన్నారు. దీనికి గోదావరి జలాలు తరలింపు మాత్రమే పరిష్కారమని 2003 లో ఖమ్మం పార్లమెంట్ మాజీ సభ్యులు తమ్మినేని వీరభద్రం గోదావరి జలాలు సాధన మహా ప్రస్థానం పాదయాత్ర నిర్వహించారని గుర్తు చేశారు. రాష్ట్రం లో 2004 లో అధికారం లోకి వచ్చిన వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం 2005 డిసెంబర్ 31 దుమ్ముగూడెం ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేసిన నేటికీ పూర్తి చేయుడంలేదన్నారు. 2016 సంవత్సరంలో కేసిఆర్ ప్రభుత్వం రిడిజైన్ పేరు తో మార్పు చేసి సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ జూలూరుపాడు మండలం చివరి వరకు పూర్తి చేసిందని తెలిపారు. తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నిధులు కేటాయింపులు లేకపోవడం తో పనులు కొనసాగడం లేదన్నారు. గోదావరి జలాలు పాలేరు కు అనుసంధానం చేయడం తోపాటు కామేపల్లి, కారేపల్లి మండలాల పరిధిలో సాగు భూములు కు నీరు అందించాలన్నారు. సీతారామ ప్రాజెక్టు సత్వరమే పూర్తి చేయాలని లేకుంటే రైతు ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నానో యూరియా ప్రోత్సహించాలని పేరుతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యూరియా సరఫరాలో కోత విధించిందన్నారు. మిర్చి ఇతర పంటల సాగు తగ్గి పత్తి సాగు పెరగడంతో యూరియా వాడకం పెరిగిందన్నారు. యూరియా కొరతను దృష్టిలో ఉంచుకోని రామగుండం ఫ్యాక్టరీలో యూరియా ఉత్పత్తిని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రైతుల ఆవేదన అర్థం చేసుకోకుండా మంత్రులు యూరియా సమస్యలపై అనుచిత వ్యాఖ్యలు చేయటం సహేతుకం కాదన్నారు. రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం ఐక్య రైతు ఉద్యమమే మార్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కే నరేంద్ర, రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు, నాయకులు సీతారామయ్య,మాజీ సర్పంచ్ రాంబాయిమ్మ, ధనమ్మ, వెంకన్న, శ్రీనివాసరావు, రవి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాకు చారిత్రాత్మకంగా 14 ఎకరాలలో రెండు క్రికెట్ మైదానాలు

**ఖమ్మం, మహా:** ది న్యూస్ ఖమ్మం డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కే ఎల్ సి నందు జీళ్ళచెరువు గ్రామంలో సూర్యాపేట హైవే ప్రక్కన నూతనంగా నిర్మించబడుతున్న క్రికెట్ మైదానా లకు సంబంధించిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇది ఖమ్మం జిల్లాకు చారిత్రాత్మకంగా నిలుస్తుందని అన్నారు. ఖమ్మం పట్టణం నుండి సుమారుగా 18 కిలోమీటర్ల దూరంలో గల ఆగ్రహారం గ్రామము లో 14 ఎకరాల స్థలంలో రెండు క్రికెట్ మైదానాలు జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి అంతర్జాతీయ స్థాయి క్రికెట్ ఆటకు సరిపోయే విధంగా నిర్మించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల క్రీడాకారు లలో ఉన్న సృజనాత్మకతను పెంపొందించుటకు 10 ప్రాక్టీస్ నెట్స్ లను స్విమ్మింగ్ పూల్ రూపొందించుచామని, ఇంతటి బృహత్తరమైన కార్యక్రమం ద న్యూ ఖమ్మం డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్నట్టు ప్రెసిడెంట్ బుర్రి



నాగేశ్వరరావు తెలియజేశారు . అసోసియేషన్ కార్యనిర్వాహణ అయిన ఎండి మసూద్ అసోసియేషన్ యొక్క జర్నీని క్లుప్తంగా వివరిస్తూ 1998 సంవత్సరంలో స్థాపించిన ఈ సంస్థ యొక్క ఉద్దేశాన్ని వంతుల వారీగా వివరిస్తూ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం అని గ్రామీణ ప్రాంతంలో గల క్రీడాకారులను మంచి శిక్షణ ఇస్తూ గ్రామస్థాయి నుండి జిల్లా మరియు రాష్ట్రస్థాయి వరకు అదేవిధంగా అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా రూపొందించడం సర్టిఫైడ్ మరియు సీనియర్ కోర్తులచే శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. శిక్షణ పొందుతున్న అటువంటి క్రీడాకారులకు , జిల్లాలలో మరియు రాష్ట్రస్థాయిలలో మ్యాచ్లను నిర్వహించడం. నిపుణులు అయిన జాతీయస్థాయి క్రీడాకారులతో సూచనలు మరియు సలహాలను క్రికెట్ యొక్క మెలకువలను నేర్పించడం జరుగుతుంది . అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ డి కాసిం పాషా నూతనంగా నిర్మించబోతున్న క్రికెట్ మైదానాలను క్లుప్తంగా వివరిస్తూ ఈ రెండు గ్రౌండ్లలో ఒక గ్రౌండ్ను అంతర్జాతీయ స్థాయి తగ్గట్టుగా 75 మీటర్ల బౌండరీ తోను మరియు 4 టూర్ఫ్ వికెట్ ను ఏర్పాటు చేయడం జరుగుతున్నదని , రెండవ గ్రౌండ్ ని శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు ఫీల్డ్ లో అనుభవాన్ని పెంపొందించుటకు తగు విధంగా శిక్షణ మరియ నిర్మించబడుతున్నదని 10 క్రికెట్ నెట్స్ లను క్రీడాకారుల ప్రాక్టీస్ కోసం రూపొందించడం. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సీనియర్ కోచ్ అయిన విజయ్ కుమార్, ద న్యూ ఖమ్మం డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన సేవలను కొనియాడారు మిగిలిన కోచలు దివ్య ప్రకాష్, దుర్గ, ఆసిఫ్, శివ వారి యొక్క అనుభవాలను తెలియపరిచారు.

మహా పత్రిక
ANN తెలుగు



# సురవరం సుధాకర్ రెడ్డి మరణం
# ఉద్యమాలకు తీరని లోటు

**జూలూరుపాడు, ఆగస్టు 24, (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండల సీపీఐ జాతీయ మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష పార్టీలకు తీరని లోటు అని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్.కె షబీర్ పాషా అన్నారు. వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్ ముక్దూం భవన్లో వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. దేశ రాజకీయాలు ప్రజల పక్షాన నిలబడి అనేక పోరాటాలు చేశారని, పేదల కోసం వారి హక్కుల కోసం కృషి చేశారని తెలిపారు. వారికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు. వారి ఆశయాల సాధన కోసం కృషి చేయాలని కోరారు. వారి వెంట ఏఐవైఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయకార్యదర్శి ఎస్.కె చాంద్ పాషా, అనుమల సాయి, భూక్య శ్రీనివాస్ వేల్పుల మల్లికార్జున్, అజిత్ తదితరులు ఉన్నారు.

## భార్య దాడికి భర్త గాయాలు



**పెనుబల్లి, మహా:** ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం వీ.ఎం.బంజర్ పంచాయతీ పరిధిలోని జంగాల కాలనీలో ఓ భర్తపై భార్య దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికుల సమాచారం ప్రకారం 51 ఏళ్ల గంగారాం, భార్య లక్ష్మి దంపతులు గత 35 ఏళ్లుగా అక్కడే నివాసం ఉంటున్నారు. గంగారాం మద్యం అలవాటు వల్ల తరచూ భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. కొన్ని రోజుల క్రితం లక్ష్మి భర్త పడుకున్న సమయంలో నోట్లో గుడ్డలు పెట్టి, కర్రతో తీవ్రంగా కొట్టింది. దీంతో గంగారాం తీవ్రంగా గాయపడి బంధువుల సహాయంతో హాస్పిటల్‌కు తరలించారు. ఈ ఘటనపై గంగారాం పోలీసులకు ఫిర్యాదు చేయగా, భార్య లక్ష్మిపై కేసు నమోదు చేశారు. ప్రస్తుతం గంగారాం ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## అశ్వారావుపేటలో దారుణం.. భార్య అనుమానాస్పద మృతి

**అశ్వరావుపేట , మహా:** ఖమ్మం జిల్లా కల్లూరు మండలం ముదిగొండకు చెందిన వెంకటేశ్వరరావు కూతురు పూల లక్ష్మీ ప్రసన్న (33) దారుణ మృతిచెందింది. దాదాపు 10 ఏళ్ల క్రితం కల్లూరు మండలంలోని ఖాన్ ఖాన్‌పేటకు చెందిన పూల నరేష్ బాబుతో ఆమె వివాహం జరిగింది. వీరికి మూడు సంవత్సరాల పాప ఉంది. కుటుంబ కలహాల కారణంగా నరేష్ బాబు, లక్ష్మీ ప్రసన్నతో కలిసి అశ్వారావుపేటలో తన అక్క దాసరి విజయలక్ష్మి ఇంట్లో నివాసం ఉంటున్నాడు. గత 23న లక్ష్మి ప్రసన్న ఇంట్లో పనులు చేస్తూ జారి గాయపడ్డారని నరేష్ బాబు ఆమె తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చాడు. వెంటనే ఆమెను రాజమండ్రి కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అయితే తల్లిదండ్రులు అక్కడకు చేరుకొని చూడగా లక్ష్మీ ప్రసన్నకు శరీరంపై గాయాలుండటాన్ని గమనించారు. చికిత్స పొందుతూ ఆమె 24వ తేదీ ఉదయం మృతి చెందింది.

## భద్రాద్రి జిల్లాలో యువతిపై అత్యాచారం

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరోసారి దారుణ ఘటనతో కలకలం రేపింది. ఛత్తీస్‌గఢ్ నుంచి బంధువులను కలిసేందుకు వచ్చిన ఒక యువతి పట్ల ఆటో డ్రైవర్ గుంపు అమానుషంగా ప్రవర్తించింది. రాత్రివేళ ఆటోలో ఊరికి వెళ్తుండగా, డ్రైవర్ మత్తుమందు కలిపిన కూల్‌డ్రింక్ తాగించి, స్పృహ తప్పిన బాధితురాలిపై తన స్నేహితులను పిలిపించి అత్యాచారం చేశారు. మత్తు తగ్గిన తర్వాత బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. సీసీటీవీ ఆధారాలతో పోలీసులు నిందితులను గుర్తించి, ప్రధాన నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. మిగతా వారి కోసం గాలింపు కొనసాగుతోంది. ఈ సంఘటనతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహిళల భద్రత కోసం కఠిన చర్యలు తీసుకోవాలని, కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు తరలించి నిందితులకు గట్టి శిక్షలు విధించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



**జూలూరుపాడు, ఆగస్టు 24, (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండల కేంద్రంలోని వెంగన్నపాలెం గ్రామంలో ద్విచక్ర వాహనం, బొలెరో ట్రక్ ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ద్విచక్ర వాహనదారుడు కి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వెంగన్నపాలెంలోని హరిత షాపింగ్ మాల్ సమీపంలో మండల పరిధి గంగారం తండా గ్రామానికి చెందిన ధారావత్ రాంబాబు ద్విచక్ర వాహనంపై వస్తుండగా బొలెరో వాహనం ఢీకొనడంతో రాంబాబుకు తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలో పడి ఉండగా అతనిని 108 వాహనంలో స్థానికులు కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## చింతకాని నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక



**చింతకాని, మహా:** చింతకాని మండల కేంద్రంలో అదివారం సాయంత్రం మండల నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నుకున్నారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గా జొన్నలగడ్డ మల్లిశేశ్వరి ,ఉప అధ్యక్షులు గా పర్సగాని వేణు,షేక్ రఫీ,కార్యదర్శి గా వెన్న బోయిన సురేందర్ లను మండల రిపోర్టర్లు ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు గండరపు రామారావు,శెట్టి సురేష్,గంటల తిరుపత చారి,గుండ్ల రాంబాబు,దునుకుల వీరేందర్,కరుణాకర్,పిచ్చయ్య,గోపినాథ్ తదితరులు పాల్గొని నూతన ప్రెస్ క్లబ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.







## లోక్యతండాలో విషాదం

**కూసుమంచి, మహా:** ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం లోక్యతండా పంచాయతీ శివారు కొత్తతండాలో ఆదివారం విషాదం నెలకొంది. కొత్త తండాకు చెందిన వడ్తియా రాంబాబు తన ఆరేళ్ళ కుమారుడు భువనేశ్వర్ తో కలిసి తన పోలంలో ట్రాక్టర్ రోటావేటర్ తో దుక్కి దున్నుతూ ఉన్నాడు. ప్రమాదవశాత్తు భువనేశ్వర్ రోటావేటర్ లో పడి మృతి చెందాడు. కండ్ల ముందే కన్నకొడుకు చనిపోవడంతో తల్లిదండ్రులు బోరుమని రోదిస్తున్నారు. రాంబాబు, దీపిక దంపతులకు ఆరేళ్ళ క్రితం కవలపిల్లలు జన్మించారు. సుమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు..

